TGTEL/26/A5513

వార్త దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 90 | 19 సోమవారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

38 ఏళ్ల తర్వాత కలుసుకున్న బాపట్ల కాలేజీ పూర్వ విద్యార్థులు

వార్త దీపిక న్యూస్ :

బాపట్ల కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో 1985-88 విద్యా సంవత్సరాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ, నామన రవి, పల్లెకొండ. రవిబాబు, 1985-88బ్యాచ్ విద్యార్థులు అందారు.నాలుగు దశాబ్దాలకు చేరువైనా పాత స్నేహబంధాలు చెక్కుచెదరకపోవడం, గురువుల పట్ల గౌరవం నిలిచి ఉండటం ఈ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సీఎం రేవంత్‌కు బండ్ల గణేశ్ విజ్ఞప్తి

- పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి బండ్ల గణేశ్ విజ్ఞప్తి
- అక్రమ నిల్వలతో దాణా ధరలు విపరీతంగా పెంచుతున్నారని ఆరోపణ
- మొక్కజొన్న, సోయాబీన్ వంటి ముడిసరుకులను గోదాముల్లో దాస్తున్నారని ఆవేదన



పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై తక్షణమే స్పందించి, రైతులను ఆదుకోవాలని ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈరోజు ఆయన ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఒక ప్రకటన చేశారు.పౌల్ట్రీ పరిశ్రమకు కీలకమైన మొక్కజొన్న, సోయాబీన్, డీఓసీ వంటి ముడిసరుకులను కొందరు స్టాకిస్టులు అక్రమంగా గోదాముల్లో నిల్వ చేస్తున్నారని బండ్ల గణేశ్ ఆరోపించారు. దీనివల్ల మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి, ధరలను అమాంతం పెంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలి.

...మిగతా 2 లో...

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత..

ప్రభుత్వంపై కవిత ఫైర్

- జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్
- కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణ
- సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు.

...మిగతా 2 లో...

కాంగ్రెస్ నిర్వాకంతోనే కరువొచ్చింది

- మాకు పాలన అప్పగిస్తే నీళ్లు, కరెంట్ తెచ్చి చూపిస్తం
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి
- తెలంగాణ వస్తే చీకట్లు అలుము కుంటయ్...
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



చుక్క నీరు దొరుకదన్న రేవంత్ గురువుల వ్యాఖ్యలను పటాపంచలు చేస్తూ తెలంగాణకు సరిపడానే కాకుండా అదనంగా నీళ్లు, కరెంటు తెచ్చిన ఘనత కేసీఆర్‌ది.. అలాంటిది మూడేండ్ల పాలనలోనే గురువుల మాటలను నిజం చేస్తూ ..వచ్చిన కరెంటును, తెచ్చిన నీళ్లను రేవంత్‌రెడ్డి మాయం చేస్తున్నడు.

...మిగతా 2 లో...

ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు వసూలు:

టోమ్‌కామ్‌పై హరీశ్ రావు ఫైర్

- జర్మనీ ఉద్యోగాల పేరిట టోమ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు
- 70 మంది యువకుల నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.4.5 లక్షల వరకు వసూలు
- రెండేళ్లు గడిచినా ఒక్కరికీ ఉద్యోగం రాలేదని, ఇంటర్వ్యూ కూడా జరగలేదని ఆరోపణ
- బాధితులకు నష్టపరిహారం ఇచ్చి, సీఐడీ విచారణ జరపాలని బీఆర్ఎస్ డిమాండ్
- టోమ్‌కామ్ ఫీజులు, ఇచ్చిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు.

...మిగతా 2 లో...

నితీశ్‌పై పీకే అనూహ్య ప్రశంసలు...

బీహార్ టాప్-10 నేతల్లో ఒకరంటూ కితాబు

- నితీశ్ ఆరోగ్యంగా ఉన్నప్పుడు రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పనిచేశారన్న ప్రశంస
- వైశాలి పడవ ప్రమాద బాధితులతో దసరా జరుపుకుంటానని ప్రకటన
- కులం, మతం పక్కన పెట్టి ఓటెయ్యాలని ప్రజలకు పిలుపు



జన సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే), బీహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించారు. బీహార్ చరిత్రలోనే అత్యంత సమర్థవంతమైన, సమాజం పట్ల శ్రద్ధ ఉన్న పది మంది ఉత్తమ నేతల్లో నితీశ్ ఒకరని అభివర్ణించారు. వైశాలిలో బీహార్ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

...మిగతా 2 లో...

భారత్ మాకు ముఖ్య మిత్రదేశం...

రష్యా ఆయిల్ కొనుగోళ్లపై అమెరికా కీలక వ్యాఖ్యలు

- రష్యా ఇంధన కొనుగోళ్లపై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు
- 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ ప్రభుత్వం
- భారత్ ఒక్కసారిగా మారడం కష్టమని అమెరికా వ్యాఖ్య
- భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని సంకేతాలు



భారత్ అమెరికాకు అత్యంత ముఖ్యమైన మిత్రదేశమని, ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడటాన్ని ఒక్క రోజులో మార్చుకోవడం కష్టమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వ్యాఖ్యానించడం ఆసక్తికరంగా మారింది. రష్యాపై విధించిన ఆంక్షల చట్టం నుంచి భారత్ సహా కొన్ని దేశాలకు 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ప్రకటించింది.


...మిగతా 2 లో...

కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

బాధితులను పరామర్శించిన అమిత్ షా..

ఏడుగురి అరెస్ట్...

- కోల్‌కతా దుర్గా పూజ మండపంలో తొక్కిసలాటలో 19 మంది మృతి, 25 మందికి గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఎం సువేందు అధికారి
- నిర్వాహకులు సహా ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశం



పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దుర్గా పూజ ఉత్సవాల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగాన్ సార్వజనిన్ దుర్గా పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై కోల్‌కతా పోలీసులు వేగంగా స్పందించారు. తొలుత 14 మందిని అదుపులోకి తీసుకోగా, విచారణ అనంతరం పూజా కమిటీ నిర్వాహకులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు కూడా ఉన్నారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి, హత్యకు సమానం కాని నరహత్య కింద అభియోగాలు నమోదు చేశారు.

...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్త దీపిక

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత.. ప్రభుత్వంపై కవిత ఫైర్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ. 4,000 నుంచి రూ. 5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు.ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

కోల్‌కతా తొక్కిసలాట ఘటన.. బాధితులను పరామర్శించిన అమిత్ షా.. ఏడుగురి అరెస్ట్...

మొదటిపేజీ తరువాయి

శనివారం సాయంత్రం ఆకస్మిక వర్షం కురవడంతో భక్తులు భయాందోళనలకు గురయ్యారు. అదే సమయంలో మండపంలో తప్పుడు ప్రకటనలు చేయడంతో గందరగోళం చెలరేగి తొక్కిసలాటకు దారితీసిందని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇరుకైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా సిబ్బంది కొరత, గుంపును అదుపు చేయడంలో వైఫల్యం వంటివి కూడా ఈ దుర్ఘటనకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు కలకత్తా హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.మరోవైపు మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు తలా రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది.

కాంగ్రెస్ నిర్వాకంతోనే కరువొచ్చింది

మొదటిపేజీ తరువాయి

నేటి కరువు ప్రకృతినుంచి వచ్చింది కాదని.. కేవలం కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం వల్లే వచ్చిన కరువు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఆయన సహచర మం త్రులు స్కామ్‌ల కోసం కరెంటును పోగొడుతున్నారని, గురువు కోసం నీళ్లను ఏపీకి ధారాదత్తం చేశారని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.విద్యుత్ విషయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రం ఏర్పాటైతే ఈ ప్రాంతంలో విద్యుత్తు ప్రాజెక్టులు లేనందున తెలంగాణలో చీకట్లు అలుముకుంటాయని.. ఊర్ల జనం కూలికి పోయేందుకుకూడా పని దొరకదన్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలి సీఎం కేసీఆర్ ఆరు నెలలు తిరగకముందే దేశమే నివ్వెరపోయేలా, విదేశాల్లోని పెట్టుబడిదారులను ఆకట్టుకునేలా కరెంట్ వెలుగులు తెచ్చారని గుర్తుచేశారు. 24 గంటల కరెంట్‌తోపాటు 20 లక్షలకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు నిమిషం కూడా కరెంట్ పోకుండా ఇస్తే.. ఈ కాంగ్రెస్ కరెంట్ ఎందుకు ఇస్తలేదో సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు.ఇవ్వాళ వనరులు లేక కరెంటు పోతలేదని.. కేవలం స్కామ్‌లు చేసేందుకు కుట్రలకు దిగి కరెంటును ఇస్తలేరని దుయ్యబట్టారు. సింగరేణి ప్రభుత్వ సంస్థ అయినందున కమిషన్లు రావని.. దానిని పండబెట్టి ప్రైవేట్ బొగ్గు గనుల నుంచి బొగ్గు కొనుగోలు చేస్తే కమిషన్లు తెచ్చుకోవచ్చని సింగరేణిని పండబెట్టేందుకు దారులు వేశారని ఆరోపించారు. విద్యుత్ విషయంలో ఉద్యోగుల తప్పిదం లేకున్నా వారిని బలిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు చేతకాకుంటే బీఆర్ఎస్‌కు అధికారం అప్పగించాలని తెలిపారు. వెంటనే నీళ్లు, కరెంటు పునరుద్ధరణ చేసి చూపిస్తామని చెప్పారు. ఎల్ నినో సమస్య ఉన్నా కృష్ణమ్మ, గోదావరి నదుల్లో నీళ్లున్నాయని, వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి మన నీళ్లను తరలించడం గురువుకు దక్షిణ కాదా? అన్ని ప్రశ్నించారు.

భారత్ మాకు ముఖ్య మిత్రదేశం...

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం 'లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్' కింద ఈ వెయివర్‌పై సంతకం చేశారు. ఈ చట్టం ప్రకారం, రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే టాప్ 5 దేశాల (భారత్, చైనా సహా) నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం ఉంది. అయితే, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ఈ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేశారు.శనివారం వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన మార్కో రుబియో, ఈ నిర్ణయం వెనుక గల కారణాలను వివరించారు. "ఈ ఆంక్షలు కేవలం రష్యాపైనే కాదు. భారత్ వంటి ఇతర దేశాలపైనా టారిఫ్‌ల రూపంలో ప్రభావం చూపుతాయి. అందుకే అధ్యక్షుడు 60 రోజుల సమయం తీసుకుని, ప్రపంచ, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని భావిస్తున్నారు" అని తెలిపారు. భారత్ ఇంధన వనరులను వైవిధ్యపరుచుకుంటున్నప్పటికీ, రష్యా నుంచి ఇంకా గణనీయమైన మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని, ఇది ఒక్కరోజులో మారే ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు.ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చౌకగా ముడి చమురు లభించడంతో భారత్ భారీగా దిగుమతులను పెంచుకుంది. ప్రస్తుతం భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. అయితే, తమ ఇంధన భద్రత కోసం వివిధ దేశాల నుంచి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోళ్లు జరుపుతామని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది.ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్, భారత్ పర్యటనలో ఉన్న రుబియో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమై, జామ్‌నగర్‌లోని రిఫైనరీని సందర్శించనున్నారు. ఈ 60 రోజుల అధ్యయనం తర్వాత అమెరికా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఈ మినహాయింపు భారత్‌కు ఉపశమనం కలిగించినప్పటికీ, భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు వసూలు: టోమ్‌కామ్‌పై హరీశ్ రావు ఫైర్

మొదటిపేజీ తరువాయి

జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 70-75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ. 4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ. 4.5 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. పేద రైతు కుటుంబాలకు చెందిన వారు తమ ఇంట్లోని మహిళల బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఈ డబ్బు కట్టారని, రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో ఇంకా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండేళ్లు దాటినా, బాధితుల్లో ఒక్కరిని కూడా ఒక్క జర్మన్ కంపెనీ కూడా ఇంటర్వ్యూ చేయలేదని హరీశ్ రావు తెలిపారు. జర్మన్ భాషలో బీ1 పరీక్ష పాసైన వారిని, ఇప్పుడు బీ2 పాస్ కావాలని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీరిలో తొమ్మిది మంది జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారంటూ టోమ్‌కామ్ ప్రచారం చేసుకున్నా, ఒక్కరు కూడా వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టులో తేల్చుకోవాలని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ఆర్టీఐ ద్వారా అడిగినా, గడువు ముగిసినా సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు.బాధితులు రెండేళ్లుగా ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ హామీలు ఇవ్వడం బాధితులను అవమానించడమేనని హరీశ్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు.ఈ మోసానికి పాల్పడిన టోమ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వారు కోల్పోయిన రెండేళ్ల కాలానికి, వడ్డీ భారం, మానసిక వేదనకు నష్టపరిహారం అందించాలన్నారు. బాధితులందరికీ ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఈ వ్యవహారంపై తక్షణమే సీఐడీ లేదా జ్యుడీషియల్ విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఫీజుల వసూళ్లు, కల్పించిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హరీశ్ రావు తన పోస్టులో స్పష్టం చేశారు.

నితీశ్‌పై పీకే అనూహ్య ప్రశంసలు...

మొదటిపేజీ తరువాయి

నితీశ్ కుమార్ గురించి పీకే మాట్లాడుతూ, "ఆయన ఆరోగ్యంగా, చురుకుగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేశారు. అయితే, ఆయన అనారోగ్యంతో ఉన్న సమయంలో ఇతరులు ఆయన పేరుతో ప్రభుత్వాన్ని నడిపారు. ఆ సమయంలో జరిగిన అనేక అవకతవకలను నేను వ్యతిరేకించాను" అని గుర్తుచేశారు. జేడీయూ ఎమ్మెల్యే అనంత్ సింగ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలోనూ నితీశ్‌ను సమర్థిస్తూ, ఆయనను ఒక వివేకవంతమైన నాయకుడిగా అభివర్ణించారు. పాట్నా గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో నితీశ్‌కు బలమైన మద్దతు ఉంది. ఈ నేపథ్యంలో ఆ ఓటర్లను ఆకట్టుకునే వ్యూహంలో భాగంగానే పీకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. గతంలో నితీశ్‌కు అత్యంత సన్నిహితుడిగా, జేడీయూ జాతీయ ఉపాధ్యక్షుడిగా పీకే పనిచేసిన విషయం తెలిసిందే.మరోవైపు, ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిపై తాను చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వైరల్ అవుతున్న వీడియో క్లిప్‌పైనా పీకే స్పందించారు. "పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన ప్రతి ఒక్కరినీ కాల్చివేయాలనే వాదన సరైతే, ఆ లెక్కన సామ్రాట్ చౌదరి కూడా నేరస్థుడే అవుతారు. నా వ్యాఖ్యలు తప్పయితే ప్రభుత్వం నాపై కేసు నమోదు చేయవచ్చు" అని సవాల్ విసిరారు. కులం, మతాలకు అతీతంగా విద్య, ఉపాధి, ఉపాధ్యాయుల గౌరవం కోసం ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఇదే ప్రచారంలో భాగంగా వైశాలిలో జరిగిన పడవ ప్రమాదంలో 15 మంది చిన్నారులు మరణించడంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దసరా పండుగను ఆ బాధిత కుటుంబాలతోనే గడుపుతానని ప్రకటించారు. వారిని పరామర్శించడానికి ఎన్డీయే ప్రభుత్వం నుంచి ఎవరూ రాకపోవడాన్ని తప్పుబట్టారు.

అల్లోల్ లో అంగరంగవైభవంగా బతుకమ్మ పండుగ వేడుకలు

సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జహీరాబాద్, అక్టోబర్ 18, వార్త బిపీక న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మండల పరిధిలోని అల్లోల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరు పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల సర్పంచ్ లు గోవర్ధన్ రెడ్డి, శంషోద్దీన్, మోహన్ రాథోడ్, నాయకులు అరుణ్, విజయ్, అల్లోల్ ఉప సర్పంచ్ బుజ్జమ్మ, వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, రాజా సాబ్,వీరన్న, అలోక్, అనిల్, చంద్రప్ప, ఇస్మాయిల్, నర్సింలు, నాగప్ప, నరేష్ రెడ్డి, తాహిర్, రామ్ రెడ్డి, నర్సింలు, షోయబ్, మధుసూదన్ రెడ్డి,మహేష్, సాయి రెడ్డి,నర్సింలు, బక్కన్న, వెంకట్





సంగమేశ్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



TGTEL/26/A5513 వార్త దీపిక

అంగరంగ వైభవంగా శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి, విఠల్, చిక్కుల మల్లేశం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆయుధ పూజ





జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు ఆయుధాగారం, మోటర్ వెహికిల్ సెక్షన్ లలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించేందుకు ఉపయోగించే ఆయుధాలకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, జిల్లా ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఆయుధాలు పోలీసు విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఏఆర్ డిఎస్పీ నరేందర్, ఆర్.ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, టౌన్ సిఐ రాము నాయుడుపోలీసు అధికారులు, ఆయుధాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రూ.10.50 లక్షల కరెన్సీ నోట్లతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి వైభవంగా అలంకరణ


సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

మండల కేంద్రమైన కంది గ్రామంలోని శ్రీ విజ్ఞాన్ కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి సుమారు రూ.10,50,000 విలువైన కరెన్సీ నోట్లతో అత్యంత వైభవంగా ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారి అలంకరణలో వివిధ విలువల కరెన్సీ నోట్లను కళాత్మకంగా వినియోగించి, భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సంపద, ఐశ్వర్యానికి ప్రతీకగా భావించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఈ ప్రత్యేక అలంకరణలో దర్శించుకోవడానికి కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన్ కాలనీ భక్తులు, మహిళలు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న భక్తులు, దాతలు, సేవా కార్యకర్తలు, కమిటీ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఉత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతాయని పేర్కొన్నారు.



భక్తులకు భవానీ మాత దర్శనం





13 సంవత్సరాలు పాద యాత్ర పూర్తి చేసుకున్న భక్తులు

జహీరాబాద్, అక్టోబర్ 18, వార్త బిపిక న్యూస్ :

ప్రముఖ పుణ్య క్షేత్రమైన భవానమ్మపల్లి (ఖాన్ జమాల్ పూర్) లోని భవాని మాత ఆలయానికి ఆదివారం జహీరాబాద్ నుండి భక్తులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పాదయాత్రను జహీరాబాద్ పట్టణంలోని భవాని మాత ఆలయం వద్ద ప్రముఖ వ్యాపారవేత కల్వ చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా భవానిమాత పాదయాత్ర అధ్యక్షులు కొండాపురం నర్సింలు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి పాదయాత్రను చేస్తున్నట్లు ఈ యాత్ర ఆదివారం 13 సంవత్సరాలు పూర్తి అవుతుందని భక్తులు తెలిపారు. గత 500 సంవత్సరాల పూర్వం ఛత్రపతి శివాజీ మహారాజ్ మొగుడంపల్లి మండలం ఖాన్ జమాల్ పూర్ గ్రామంలోభవాని మాత ఆలయాని నిర్మించినట్లు కథనాలు ఉన్నట్లు తెలిపారు. ఇక్కడి ఆలయం మాహ మహీమ కలదని కోరిన కోరికలు నేరవేరుతాయని భక్తుల నమ్మకం. మాహరాష్ట్రలోని తుల్జాభవాని మందిరానికి వెళ్లలేని వృద్దులు, పిల్లలు ఈ ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారన్నారు. పాదయాత్రగా బయలు దేరిన భక్తుల సౌకర్యర్థం గోడిగార్ పల్లి సర్పంచ్ యాదవరెడ్డి సత్వార్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ప్రత్యేక శిభిరం ఎర్పాటు చేసి పండ్లు, వాటర్ ప్యాకేట్లను పంపిణి చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో పి.జి.శ్రీనివాస్, దేవారాజ్, శంకర్ సాగర్, నందీశ్వర్, మహారుద్రయ్య స్వామి, శ్రీనివాస్ రెడ్డి, వడ్ల వేంకట్, సత్యనారాయణరెడ్డి, నరేష్ పాటిల్, జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

పూల జాతరతో సంగారెడ్డి పులకింత..!







అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ

మహబూబ్ సాగర్ కట్టపై పూల పండుగకు పోటెత్తిన మహిళలు

జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

జానపద గీతాలు, బతుకమ్మ ఆట, పాట

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు సంగారెడ్డి పట్టణంలో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల పండుగకు మహబూబ్ సాగర్ చెరువు కట్ట వేదికగా నిలిచింది. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వేడుకలకు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, జానపద గీతాలు, సంప్రదాయ నృత్యాలతో మహబూబ్ సాగర్ చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మలను తీసుకొచ్చారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు లయబద్ధంగా ఆడిపాడుతూ పూల పండుగలో సందడి చేశారు. జానపద గాయకుల పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి.

ప్రకృతిని ఆరాధించే అపురూప పండుగ బతుకమ్మ....!

ఈ సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ వేడుకలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పూల పరిమళాలు, జానపద గీతాలు, మహిళల ఆటపాటలతో మహబూబ్ సాగర్ చెరువు కట్ట పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

దుర్గాష్టమి సందర్భంగా ఘనంగా ఆయుధ పూజా

తాండూర్, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయూదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధర్మం,శక్తి విజయానికి ప్రత్యేకగా నిలిచే దుర్గామాతను స్మరించుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్,కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్, నాగారం శ్రీకాంత్, దోమ కృష్ణా, తదితరులు పాల్గొని ఆయుధపూజ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ పెద్దలు గుడిపల్లి శివప్రసాద్, మోహన్ రావు, కమలాకర్, శివాజీ బగాడే,గంజిపల్లి నరేందర్, బసవలింగప్ప, గోపాల్ బగ్రే, అస్థికర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ప్రపంచానికే ఆదర్శం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను దేశంలో మరెక్కడా లేని విధంగా ప్రత్యేకంగా జరుపుకుంటామని, తెలంగాణలో నిర్వహించే బతుకమ్మ వేడుకలు ప్రపంచానికే ఆదర్శమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో కౌన్సిలర్లు దశరథ్ రెడ్డి, అశ్విని నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ ప్రజల సొంతమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మహిళలు బతుకమ్మలు ఆడుతూ, పాటలు పాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మల్లేశం, కౌన్సిలర్లు దశరథ్ రెడ్డి, పొన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బషీరాబాద్ మండలంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

తాండూర్, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

బషీరాబాద్ మండలంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మండల పరిధిలోని నీళ్లపల్లి, మైలవర్ గ్రామంలో పర్యటించారు. నీళ్లపల్లి గ్రామంలో పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలను కలుసుకొని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ కార్యకర్త జగదీష్ జన్మదిన అన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మైలవర్ గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మధు గౌడ్, నర్సింలు, పాండు రంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వీరయ్య స్వామి, నాయకులు రామకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాలకు దస్తగిరి పేట వెంకటేశ్వర ఆలయం ముస్తాబు..!

తాండూర్, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

విజయదశమి (దసరా) పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూరు సమీపంలోని అంతారం పరిధి దస్తగిరి పేట్ (చంద్రగిరి)లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దసరా మహోత్సవాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 20వ తేదీ మంగళవారం సాయంత్రం 5.40 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ధర్మకర్త పురం శుక్రవార్ తెలిపారు. విజయదశమి వేడుకల్లో భాగంగా స్వామివారికి అశ్వవాహన సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి పేర్కొన్నారు. సాంప్రదాయ ప్రకారం శమీ పూజ చేపట్టనున్నట్లు అదేవిధంగా కార్తీక దీపారాధన కార్యక్రమం ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో అనంతరం స్వామివారికి మహా మంగళహారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నట్లు తెలిపారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు ధర్మకర్త పురందర శుక్రవార్ కోరారు. విజయదశమి సందర్భంగా ఆలయంలో నిర్వహించే పూజలు వాహన సేవలో పాల్గొనే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ పూజారి పేర్కొన్నారు.



కరన్ కోట్ ఎస్ఐగా అన్వేష్ రెడ్డి

తాండూర్, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలోని కరన్ కోట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా అన్వేష్ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆదివారం వారు బాధ్యతల స్వీకరించారు. ఇది వరకు పనిచేసిన ఎస్ఐ రాథోడ్ వినోద్ గ దారూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. తాజాగా ఉన్నతాధికారులు రాథోడ్ వినోదును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరన్ కోట్ కు కొత్త ఎస్ఐగా డీఐజీ కార్యాలయంలో వేటింగ్ లో ఉన్న అన్వేష్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి అరికడతామని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితులు చేసిన ఫిర్యాదులపై బాధ్యతాయుతంగా స్పందిస్తానన్నారు.



కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సంగారెడ్డి , అక్టోబర్ 18: వార్తా దీపిక

నగరంలోని ఒక కాలనీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, సంప్రదాయ పద్ధతిలో నిమజ్జనం చేశారు. ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని నిర్వాహకులు తెలిపారు.



సంగారెడ్డి నుంచి తుల్జాపూర్ వరకు పాదయాత్ర

అమ్మవారిని దర్శించుకున్న సాహితి హాస్పిటల్ ఎండీ రాము

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రం సంగారెడ్డి నుంచి మహారాష్ట్రలోని తుల్జాపూర్ శ్రీ తుల్జాభవానీ అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టిన సాహితి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము ఆదివారం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ పాదయాత్ర అనంతరం అమ్మవారి దర్శనం పూర్తి చేసుకోవడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



బతుకమ్మ సంబరాల్లో మహిళల ఆట పాట

అంగరంగవైభవంగా బతుకమ్మ వేడకలు

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

పూవ్వులను పూజించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో మన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంట 7వ వార్డులో మహిళలు బతుకమ్మ వేడుకలను అంగరంగవైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఆడ పడుచులందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.





మురళీ కృష్ణ దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని స్థానిక గణేష్ నగర్ మురళీకృష్ణ దేవాలయం వద్ద అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. ఆదివారం ఎంగిలి బతుకమ్మ బతుకమ్మ పాటలతో అంగరంగ వైభవంగా మహిళలు ఆట పాటలతో బతుకమ్మ పాటలపై సంబరాలను ఘనంగా నిర్వహించారు.



వాడ వాడలో బతుకమ్మ సంబరాలు

మహిళల ఆట పాట, గంగమ్మ ఓడికి బతుకమ్మ

అంగరంగవైభవంగా బతుకమ్మ వేడుకలు

సంగారెడ్డి, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

చిత్తు చిత్తుల బొమ్మా శివుని ముందుల గుమ్మా.. బంగారు బొమ్మా దొరుకేనమ్మో ఈ వాడలోనా అంటూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మూడో వార్డు మాజీ కౌన్సిలర్ విష్ణు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు భవాని మాత ఆలయ వద్ద ఆదివారం పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్ విష్ణు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఆడ పడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



కాళీమాతను దర్శించుకున్న విజయలక్ష్మి

తాండూర్, అక్టోబర్ 18, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహంకాళి మాత మందిరంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆధ్యాత్మిక, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో రోజుకు ఒక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984